# మనం

## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం | 27 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 9






### మట్టి వస్తువులకు పెరుగుతున్న డిమాండ్

### టెక్నాలజీతో కుమ్మరుల మరింత ఆర్థికాభివృద్ధి

### రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

# మళ్లీ 'మట్టి' రోజులే

సిద్దిపేట, సెప్టెంబర్, 26, మనం న్యూస్ ప్రతినిధిః ఒకప్పుడు మట్టి కుండల్లో తినేవారు పేదవారు అనే వారని, కానీ నేడు కోటీశ్వరులే మట్టి పాత్ర లంటే మోజు పడుతున్నారని, రాబోయే కాలమంతా మళ్లీ 'మట్టి'రోజులదేనని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు స్పష్టం చేశారు. ఇప్పుడు ఎక్కడికి వెళ్లినా కుండ బిర్యానీ, మట్టి పాత్రలో చాయ్ అంటే వాటిని తినేందుకు ఉత్సాహం చూపిస్తున్నారని, ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా పాత పద్ధతుల్లో తయారు చేసే పాత్రలకు సరిపోవడం లేదని, పై పెచ్చు కుమ్మరులకు ఆర్థికంగా గిట్టుబాటు కూడా కావడం లేదన్నారు. కులవృత్తిని నమ్ముకున్న కుమ్మరులు ఆర్థికాభివృద్ధి చెందాలి, అదే సమయంలో ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా మట్టి పాత్రల తయారీ ప్రస్తుత కాలానికి అనుగుణంగా కావాలి అన్న ఉద్దేశంతో సరికొత్త పరిశ్రమను స్థాపిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం నాడు స్థానిక కేసీఆర్ నగర్ సమీపంలో రెండెకరాల సువిశాల స్థలంలో రూ. 2.20 కోట్లతో కుమ్మర మోడ్రన్ మెకనైజ్డ్ పాటరీ ఇండస్ట్రీ, కులవృత్తుల శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం మూలంగా క్యాన్సర్ ప్రబలుతోందని, ఎరువులతో పండించిన ఆహార పదార్థాలను కూడా ప్రజలు తినేందుకు సుముఖంగా ఉండడం లేదన్నారు. ఒకవైపు సేంద్రియ ఆహార పదార్థాలు, మరో వైపు మట్టి పాత్రల్లో వంటకాలు తిరిగి ఫేమస్ అయ్యాయని, దీన్నిబట్టి రోబోయే రోజులన్నీ మళ్లీ పాతతరం మట్టిరోజులే అన్న విషయం స్పష్టమవుతుందన్నారు. ఈ శిక్షణ కేంద్రంలో ఉచిత శిక్షణను తీసుకొని సొంతంగా యంత్రాల ద్వారా ఇంటి వద్దే అత్యాధునికమైన పద్ధతుల్లో ప్రజల అభిరుచికి తగ్గట్టు ఆకృతుల్లో వస్తువులను తయారు చేసే అవకాశం ఉంటుందన్నారు. తద్వారా తక్కువ శ్రమ, గతంలోకంటే రెట్టింపు మిగతా 2లో..

# దుబ్బాకలో యువత సత్తా చాటాలి

**-మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి**

**-దుబ్బాకలో బిఆర్ఎస్ ప్రభంజనం ఖాయం**

**-యువకులకు లెర్నింగ్ లైసెన్స్‌లు పంపిణీ చేసిన ఎంపి**

తొగుట, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః యువత తలుచుకుంటే ఏదైనా సాధ్యమని, వారి అండదండలతో వచ్చే ఎన్నికల్లో దుబ్బాకలో బిఆర్ఎస్ ప్ర భంజనం ఖాయమని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు.తొగుటలో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని 1070 మంది యువ కులకు డైనింగ్ లెర్నింగ్ లైసెన్స్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన యువకులకు డ్రైవింగ్ అంశాలు వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేదంటే రోడ్డు ప్రమాదాలకు గురైనపుడు జనరల్, హెల్త్ ఇన్సూరెన్స్ వర్తించడానికి ఇబ్బందులు అవుతాయని, ఈ సందర్భంగా పలు సంఘటనలు ఉదహరించారు. హెల్మెట్ లేకుంటే ఎంతో మంది ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. గర్భిణీలకు న్యూట్రీషన్ కిట్, కేసీఆర్ కిట్ అందించడం జరుగుతుందన్నారు. ఉప ఎన్నికల్లో యువతకు



మాయమాటలు చెప్పిన రఘునందన్‌రావు మోసం చేశారన్నారు. నాటి కరువు కాటకాలతో ఉన్న దుర్భిక్ష పరిస్థితి నేడు సాగునీటి మిగతా 2లో..

# ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు



# మళ్లీ 'మట్టి' రోజులే

మొదటి పేజీ తరువాయి..

ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే 400 మంది కుమ్మరులకు లక్ష చొప్పున సహాయం అందించామని, వృత్తి మీద ఆధారపడి పని చేసే వారికి సొంతంగా మిషన్‌లు కూడా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, వాటికి సంబంధించిన కుమ్మర్ల వివరాలను నియోజకవర్గ జాబితా ఇవ్వాలన్నారు. రాబోయే రోజుల్లో ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం కృషి చేస్తామని, కుమ్మరుల ఆత్మగౌరవం మరింత పెరిగేలా పట్టణంలోని అనువైన కూడలిలో శాలివాహన చక్రవర్తి విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబిసి కార్పోరేషన్ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, జెడ్పి ఛైర్‌పర్సన్ రోజాశర్మ, మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సు, బిసి కార్పోరేషన్ ఈడి సరోజ, రాష్ట్ర కుమ్మరి సంఘం






నాయకులు దరిపల్లి శ్రీనివాస్, దరిపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**–ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తి**

పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా ఎదురొడ్డి నిలిచిన వీరవనిత చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తి అని, రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఐలమ్మ 128వ జయంతిని పురస్కరించుకొని ఎల్లమ్మ దేవాలయం సమీపంలోని సుడా చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్సీ బసవరాజు సారయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ విగ్రహాలు మొక్కుబడి కాకూడదని, వాటి నుండి స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉందన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో కేసీఆర్ చేసిన పోరాటమే తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిపెట్టిందని, తొమ్మిదేళ్ల క్రితం రాష్ట్రం ఎలా ఉండేదో, ఇప్పుడు ఎలా ఉందో ఒక్కసారి గమనించాలన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎలాంటి మిత్తి తిరిగి కట్టాల్సిన వసరం లేకుండా డబ్బులిస్తుంటే మోడీ మాత్రం గ్యారంటీ ఉంటా



అసలు కట్టండి.. వడ్డీ కట్టండి అంటూ పోజులు కొడుతున్నారన్నారు. కరువు అనే పదం తెలంగాణ డిక్షనరీలోనే లేకుండా చేసిన మహానాయకుడుకేసీఆర్ అని, కేసీఆరే తెలంగాణ ప్రజలకు గ్యారంటీ, తెలంగాణ అభివృద్ధికి వారంటీ అన్నారు. కోమటి చెరువు సమీపంలోని ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం ఇకపై చాకలి ఐలమ్మ ఆడిటోరియంగా పిలువబడుతుందని, మడేలయ్య దేవాలయ నిర్మాణం కోసం అన్ని విధాలా సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఛైర్‌పర్సన్ రోజాశర్మ, మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సు, స్థానిక కౌన్సిలర్ భూంపల్లి శ్రీలత శ్రీహరి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జంగిటి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.





## బై.. బై... గణేషా

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళవారం వినాయకునికి వీడ్కోలు పలికారు. పట్టణంలోని లాల్ కమాన్ , భరత్‌నగర్, మైత్రివనం ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వినాయకులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఏకరూప దుస్తులతో, సాంస్కృతిక కార్యక్రమాలతో, నృత్యాలతో కోలాటాలతో ఊరేగింపుగా గణనాథుల్ని నిమజ్జనం చేశారు.

## దుబ్బాకలో యువత సత్తా చాటాలి



మొదటి పేజీ తరువాయి..

వనరుల అభివృద్ధితో ఆకుపచ్చగా మారిన వైనాన్ని వివరించాలన్నారు. తెలంగాణ తరహా అభివృద్ధి సంక్షేమం దేశంలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయతోపాటు ఇతర పథకాల అమలుతో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భూంపల్లి మనోహర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సొసైటీ ఛైర్మన్ కె. హరికృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసి ఛైర్మన్ దోమల కొమురయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సిరినేని గోవర్ధన్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు బోధనం కనకయ్య, వైస్‌ఛైర్మన్ కంది రాంరెడ్డి, కుర్మయాదగిరి, కో ఆప్షన్ సభ్యులు ఎండి కలీమొద్దీన్, సర్పంచ్‌లు తోయేటి ఎల్లం, బొడ్డు నర్సింలు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కుంభాల శ్రీనివాస్, చిలువేరి రాంరెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.



## 'లక్ష్మీ' గణపతి

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః శ్రీ సంతోషిమాత ఫ్యామిలీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కొత్త కరెన్సీ నోట్లతో వినాయకున్ని అందంగా అలంకరించారు. ప్రతి సంవత్సరం అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.



## పేద ఆర్యవైశ్యులకు కుట్టుమిషన్‌లు అందజేత

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః పేద ఆర్యవైశ్యులకు సహాయాన్ని అందించడానికి ఆర్యవైశ్య మహాసభ ముందుంటుందని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్యమహాసభ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో ఇద్దరు నిరుపేద ఆర్యవైశ్య మహిళలకు సముద్రాల హరినాథ్ సహకారంతో రెండు కుట్టుమిషన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా గంప శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ సమాజహితం ఎన్నో సహాయ కార్యక్రమాలు చేస్తుందని, పేద ఆర్యవైశ్యులు ఆర్థికంగా ఎదగడానికి హితోధికంగా తోడ్పాటు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు ఐత రత్నాకర్, అధ్యక్షులు కాచం నవీన్, ప్రధాన కార్యదర్శి తడక లింగమూర్తి,



సేవాదళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాంకాల నవీన్‌కుమార్, కోశాధికారి అత్తెల్లి లక్ష్మయ్య, విజిలెన్స్ ఛైర్మన్ కృష్ణమూర్తి, వాసవి క్లబ్ అధ్యక్షులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాన్గల్ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలి

### కాన్గల్ గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వరినాట్లు వేసి నిరసన

### కాన్గల్‌పై వివక్ష చూపుతున్నారని ఆరోపణ

తొగుట, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః తొగుట మండలం కాన్గల్ గ్రామానికి వెళ్లాలంటే గతుకుల రోడ్లు, వర్షం వస్తే రోడ్డుపై ఉన్న పెద్ద పెద్ద గుంతలు జలమయం అవుతుండడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే గ్రామ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డుపై ఉన్న గుంతల్లో వరినాట్లు వేసి కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. ఈస ందర్భంగా వారు మాట్లాడుతూ కాన్గల్‌లో తుక్కాపూర్ స్టేజి నుండి లింగంపేట రోడ్డు వరకు ఉన్న లింకు రోడ్డు పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారిందన్నారు. గతంలో మాజీమంత్రి దివంగత నేత చెరుకు ముత్యంరెడ్డి హయాంలో వేసిన రోడ్డుకు మరమ్మత్తులు కూడా చేయలేదని ఆరోపించారు. వర్షం పడితే చాలు ప్రయాణీకులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికే ఎన్నో ప్రమాదాలకు గురయ్యారని, దీంతో ఎంతో మంది గాయాలపాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కాన్గల్ రోడ్డు దుస్థితిపై ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్ రావుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదని, స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని గ్రామస్తుల సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బషీరుద్దీన్, ఉపాధ్యక్షులు స్వామి గౌడ్, మాచారం మల్లయ్య, మాజీ ఎంపిటిసి సత్తయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి యాదవ్, సీనియర్ నాయకులు షఫీ యుద్దీన్, బ్రహ్మానందరెడ్డి, భూపాల్‌రెడ్డి, సంగుపల్లి మల్లేశం, అంజిరెడ్డి, యూత్ నాయకులు చాన్‌పాషాతోపాటు తదితరులు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ పాలనలో గ్రామాల రోడ్లకు మహర్ధశ

### -అక్కెనపల్లి నుండి కొండరాజ్‌పల్లి బిటి రోడ్డుకు రూ.4 కోట్లు మంజూరు

### -హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

### -సీఎం కేసీఆర్, మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

నంగునూరు, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః బిఆర్ఎస్ పార్టీ పాలనలో గ్రామాల అనుసంధానపు రోడ్లకు మహర్ధశ నెలకొంటుందని రైతుబంధు మండల అధ్యక్షులు బద్దిడపగ కృష్ణారెడ్డి, ఏఎంసి మాజీ వైస్ ఛైర్మన్ తిప్పని నాగేందర్‌లు అన్నారు. నంగునూరు మండలంలోని అక్కెనపల్లి నుండి కొండం రాజ్‌పల్లి వరకు గల బిటి రోడ్డు నిర్మాణం కోసమై రూ. 4 కోట్లు మంజూరు కావడం పట్ల రైతులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్కెనపల్లి – కొండంరాజ్‌పల్లి గ్రామం వరకు బిటి రోడ్డు మంజూరు కావడంతో ఇరు గ్రామాలకు ప్రయాణం సాఫీగా, సులభతరంగా మారబోతుందని ఆనందం వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, వార్డు సభ్యులు లకిడె రాజు, నాయకులు నాగారపు కృష్ణ, రైతులు ధోని నరసయ్య, ధోని యాదగిరి, ధోని సంపత్, సందబోయిన మల్లయ్య, ఎంటే రాజు, లకిడె అజయ్, నేతలు రాములు, యాదగిరి, వట్టిపల్లి మల్లేశంతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# సడక్ బంద్‌ను జయప్రదం చేయండి

చేర్యాల, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని చేర్యాల ప్రాంత జేఏసి నిర్వహిస్తున్న ఉద్యమంలో భాగంగా ఈనెల 29న శుక్రవారం జనగా ప్రధాన రహదారిపై ముస్త్యాల కేంద్రంగా నిర్వహించే సడక్ బంద్‌ను జయప్రదం చేయాలని అధిక సంఖ్యలో వీరన్నపేట గ్రామస్తులు పాల్గొనాలని జేఏసి మండల కన్వీనర్ , మాజీ సర్పంచ్ బొమ్మగోని అంజయ్య పిలుపునిచ్చారు. మంగళవారం వీరన్నపేట గ్రామంలో శుక్రవారం నిర్వహించే సడక్‌బంధ్‌ను జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించారు. ఈస ందర్భంగా వారు మాట్లాడుతూ చేర్యాల ప్రాంతాన్ని గత పదేళ్లుగా అధికారంలో ఉన్న తెరాస పార్టీ ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డియాదగిరిరెడ్డి ఏ మాత్రం పట్టించుకోలేదని, ఒకప్పుడు 88 గ్రామాలో వెలిగిన చేర్యాల పాత తాలూకా కేంద్రం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత కొన్ని ప్రాంతాలు హుస్నాబాద్, కొన్ని సిద్దిపేట, మరికొన్ని గజ్వేల్ డివిజన్‌లలో కలిపి చేర్యాలకు అన్యాయంచ ఏశారని మండిపడ్డారు. ఈ సందర్భంగా వాటన్నింటినీ ఒకే ప్రాంతానికి కేంద్రీకరిస్తూ చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరుతూ శుక్రవారం సడక్‌బంద్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, ఆయా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసి కో కన్వీనర్ కొంగరి వెంకట్‌మావో, జేఏసి గ్రామ కన్వీనర్ ముంజ మల్లేశం, పైస లింగం, అరిగె బాలయ్య, ఎలికట్టె నామ్‌దేవ్, బింగి చంద్రం, ఎలికట్ట నాగేశ్వర్, అరిగె సత్తయ్య, బింగి బీరప్ప తదితరులు పాల్గొన్నారు.





# లకుడారం పిజిహెచ్ఎంకు సన్మానం

కొండపాక, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామ ఉన్నత పాఠశాలకు కొత్త బదిలీపై వచ్చిన పిజిహెచ్ ఎం జానకిరెడ్డిని మంగళవారం బిసి అధ్యక్షులు కందూరి ఐలయ్య సత్కరించారు. ఉన్నత పాఠశాల ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు పిజిహెఛ్ఎం లేకుండా ఇబ్బందులు ఏర్పడ్డాయని, ఇటీవల జరిగిన బదిలీల్లో హెచ్ఎం పోస్ట్ భర్తీ కావడంతో ఆయన జిల్లా శాఖాధికారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ దేవి భూపాల్, 6వ వార్డు మెంబర్ చిరమైన మహేష్, గ్రామ యువత అధ్యక్షులు రమేష్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పత్తిరి స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కుష్టువ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



కొండపాక, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర రిసోర్స్ పర్సన్ డా. సంతోషిలత అన్నారు. కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సిబ్బందికి కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు. కుష్టువ్యాధి మచ్చలను ప్రాథమికంగా గుర్తించాలని తెలిపారు. వ్యాధిని గుర్తించి మందులు అందిస్తే వ్యాధిని నిర్మూలించవచ్చన్నారు. ఎండిటి చికిత్స పిహెచ్‌సి కేంద్రాల్లో ఉచితంగా అందుబాటులో ఉందన్నారు. వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీధర్, రాష్ట్ర టీమ్ సభ్యులు లోకేందర్, నర్సింహారెడ్డి, మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

### ఓబిసి జిల్లా మోర్చ ప్రధాన కార్యదర్శి కడారి నరేంద్ర కురుమ



తొగుట, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః కరోనా సమయంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని ప్రజలకు సేవలందించిన ఆశా వర్కర్లను చిన్న చూపు చూడడం సరికాదని, వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఓబిసి జిల్లా మోర్చ ప్రధాన కార్యదర్శి కడారి నరేంద్ర కురుమ డిమాండ్ చేశారు. తొగుట మండల కేంద్రంలో ఆశా వర్కర్ల సమ్మెకు మంగళవారం బీజేపి మండల పార్టీ అధ్యక్షులు చిక్కుడు చంద్రం, ఓబిసి మండల అధ్యక్షులు సిద్ధాల రాజశేఖర్ కురుమలతో కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్ల కనీస వేతనం రూ.18 వేలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతో ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ. 5 లక్షలు అందించాలని, 2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్‌సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

# మహిళా సాధికారతే సీఎం కేసీఆర్ లక్ష్యం





## మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

తొగుట, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః మహిళా సాధికారతే సీఎం కేసీఆర్ లక్ష్యమని, మహిళా సాధికారతకై సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. తొగుట మండలంలోని రాంపూర్ మదనానంద శారదా క్షేత్రంలోని ఫంక్షన్ హాల్‌లో మంగళవారం జరిగిన మండల మహిళా స్వయం సహాయ సంఘాల సమావేశంలో ఎంపి పాల్గొని మాట్లాడారు. మహిళా సాధికారత లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో పార్లమెంట్‌లో 33 శాతం రిజర్వేషన్ కోసం పోరాటం సాగించడంతో జాతీయ ఉద్యమంగా మారి పార్లమెంట్‌లో అమలు చేయడం జరిగిందన్నారు. గంలో ఏ అవసరాలైనా అధిక వడ్డీలకు రుణాలు తెచ్చుకునే వారని, వాటిని తీర్చడానికి నేడు సీఎం కేసీఆర్ ఆదేశాలతో రూ. 20 లక్షల వరకు రుణాలు అందిస్తున్నారన్నారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి మరింత సహకారాన్ని అందిస్తామన్నారు. సిఏలకు సాలరీ తక్కువ ఉందని గతంలో జరిగిన సమావేశాల్లో తన దృష్టికి తీసుకువచ్చారని, ఈ విషయాన్ని మంత్రి హరీష్‌రావు, సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి వారి జీతాలు పెంచడం జరిగిందన్నారు. మహిళా సంఘాల మహిళలకు బీమా సౌకర్యం కూడా కల్పించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అంగన్వాడి, ఆశా వర్కర్ల మాదిరిగా తమకు కూడా డ్రెస్‌కోడ్ ఉండాలని విఓ, సిసిలు అడిగారని, వారికి తానే డ్రెస్‌లు సమకూరుస్తానన్నారు.



నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మహిళా సంఘాల భవనాలు నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల రిసోర్స్ పర్సన్ మనోహర్‌రావు, ఏపిడి రవిందర్, డిపియం రాజయ్య, ఎంపిడిఓ శ్రీధర్, ఏపియం మగ్దుమ్ అలీ, మండల మహిళా అధ్యక్షురాలు నరెడ్ల స్వప్న, బంగారయ్య, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

---

### బ్లూ స్టార్ యూత్ ఆధ్వర్యంలో

# అన్నదాన కార్యక్రమం



మిరుదొడ్డి, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః యువత ఆదర్శంగా నిల వాల్సిన అవ సరం ఎంతైనా ఉందని బ్లూ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. మంగళ వారం మిరుదొడ్డి మండల కేంద్రంలో బ్లూస్టార్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ సిద్ధి వినాయక నవరాత్రి ఉ త్సవాల్లో భాగంగా అన్నదాన



కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్లూస్టార్ యూత్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. నవరాత్రోత్సవాల్లో భాగంగా పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక, భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్నదానం కార్యక్రమానికి సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లూస్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

---

### ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించకుంటే

# పోరాటం మరింత ఉధృతం

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల స్వామి

మిరుదొడ్డి, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః ఆశా వర్కర్లకు హెల్త్‌కార్డులతోపాటు ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా వర్కర్ల సమ్మె రెండవ రోజు చేరడంతో మిరుదొడ్డి, అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా అక్బర్‌పేట భూంపల్లిలో జరుగుతున్న సమ్మెలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గత 32 సంవత్సరాల కాలంగా






28 వేల మంది ఆశా వర్కర్లు పని చేస్తున్నారన్నారు. ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు చెల్లించాలన్నారు. ప్రస్తుతం వారికి పనిభారం పెరగడంతో, జీతం తక్కువ ఉండడంతో వారి కుటుంబ పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ఏఎన్‌ఎం, జిఎన్‌ఎం పోస్టుల్లో ఆశా వర్కర్లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలన్నారు. పారితోషికాలు లేని అదనపు పనులు ఆశా వర్కర్లతో చేయించకూడదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృత చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు మద్దెల అంజయ్య, లింగంపేట ఎల్లం, పుత్తూరి స్వామి, మిరుదొడ్డి , అక్బర్‌పేట భూంపల్లి మండలాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

---

# మహిళలకు పౌష్టికాహారంపై అవగాహన

## సర్పంచ్ సురేందర్‌రెడ్డి, ఎంపిటిసి జోడు నవీన్‌కుమార్

దౌల్తాబాద్, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః గర్భిణీఉ, బాలింతల కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సురేందర్‌రెడ్డి, ఎంపిటిసి జోడు నవీన్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని కోనాయిపల్లి శేర్‌పల్లి గ్రామాల్లో అంగన్‌వాడి కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు, వాటి ఆవశ్యకత వంటి వాటిపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడి కేంద్రాలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరుపున అన్ని విధాలుగా అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మనోజ్, అంగన్‌వాడి టీచర్‌లు మంజుల,





కవిత, ప్రశాంతతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి

## ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి

## సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత

తొగుట, సెప్టెంబర్, 26, మనం న్యూస్: నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం తొగుట పోలీస్ స్టేషన్‌తోపాటు తొగుట సర్కిల్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనాన్ని




స్వీకరించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసరాల్లో నాటిన మొక్కలను పరిశీలించి వివిద కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు, అబాండెన్డ్ వాహనాలను పరిశీలించి త్వరగా డిస్పోజల్ చేయాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. గత మూడేళ్ళ నుండి నమోదవుతున్న కేసుల గురించి, కంపారిటివ్ స్టేట్‌మెంట్‌లను పరిశీలించి అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న సిడి ఫైల్స్‌ను, పెండింగ్ ట్రయల్‌లో ఉన్న సిడి ఫైళ్లు, గ్రేవ్ కేసులో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ విధి నిర్వహణలో అధికారులు, సిబ్బంది పోటీ పడి విధులు నిర్వహించాలని, అంకితభావంతో





విధులు నిర్వహించే వారికి రివార్డులు, అవార్డులు ప్రతినెలా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు అడి గి తెలుసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్‌ను పచ్చదనం, పరిశుభ్రతతో ఆహ్లాదకర వాతావరణంలో ఉంచినందుకు ఎస్ఐని, సిబ్బందిని అభినందించారు. పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలుంటే హెచ్ఆర్ఎంఎస్ గ్రీవెన్స్ సెల్ ద్వారా పంపించాలని, అందులోని అన్ని మాడ్యూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి రమేష్, తొగుట సిఐ కమలాకర్, తొగుట ఎస్ఐ లింగం, ఏఎస్ఐలు , హెడ కానిస్టేబుళ్ల తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ పరామర్శ



దౌల్తాబాద్, సెప్టెంబర్, 26, మనం న్యూస్: వివిధ కారణాలతో దౌల్తాబాద్ మండలంలో మరణించిన వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ మంగళవారం పరామర్శించి ఓదార్చారు. మండల పరిధిలోని ఉప్పరపల్లి సర్పంచ్ చిత్తారిగౌడ్ తమ్ముడు లక్ష్మణ్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా మండల కేంద్రంలో పబ్బ అశోక్ కుటుంబ సభ్యులు తీర్థ యాత్రలకు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. మల్లేశంపల్లిలో ఇటీవల ట్రాక్టర్‌పై నుండి పడి మరణించిన వెంకటేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం, అనారోగ్యంతో బాధపడుతున్న బూదయ్య సత్తెమ్మలను పరామర్శించారు. హైమద్‌నగర్‌లోని జానీమియా కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి తనవంతు సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ రహీమొద్దీన్, సర్పంచ్‌ల గౌరవ అధ్యక్షులుదార సత్యనారాయణ, వైస్ ఎంపిపి అల్లి శేఖర్‌రెడ్డి, మండల కో ఆప్షన్ అహ్మద్, ఏఎంసి డైరెక్టర్ నాగరాజు గౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# 16వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

## దుబ్బాకలో బిక్షాటనతో నిరసన

దుబ్బాక, సెప్టెంబర్, 26, మనం న్యూస్: దుబ్బాక మండల కేంద్రంలోని అంగన్‌వాడి ఉద్యోగుల సమ్మె 16వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు బిక్షాటన కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వానికి తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. భాస్కర్ మాట్లాడుతూ గత 16 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడి ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా మొండిగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస





వేతనాలు అమలు చేయకుండా అంగన్‌వాడి ఉద్యోగులచే వెట్టిచాకిరీ చేయించుకుంటుందని మండిపడ్డారు. రిటైర్మెంట్ బెనిఫిట్ ఆయాకు రూ.5 లక్షలు, టీచర్‌కు రూ.10 లక్షలు ఇవ్వాలని అంగన్‌వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్ అనంతరం వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసిందని, వాటిని అమలు చేసి వారి సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐయుటి దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, అంగన్‌వాడి యూనియన్ జిల్లా కోశాధికారి పద్మ, విజయ, పద్మలత, స్వరూప, బాబాయ్, లక్ష్మి, రమ, మంజుల, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాకను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలి

## -రెవెన్యూ డివిజన్ ఆవశ్యకత కరపత్రాల పంపిణీ

దుబ్బాక, సెప్టెంబర్, 26, మనం న్యూస్: దుబ్బాక పట్టణాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడానికి కావాల్సిన అన్ని అర్హతలు ఉన్నాయని, డివిజన్ ఏర్పాటు వల్ల అందుబాటులోకి వచ్చే కార్యాలయాల ద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని నియోజకవర్గ సాధన సమితి నాయకులు అన్నారు. ఈ మేరకు మంగళవారం రోజున రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఆవశ్యకత కరపత్రాలను దుబ్బాకలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతుందని రెవెన్యూ డివిజన్ జేఏసి ఇంచార్జ్ మాడబోయిన శ్రీకాంత్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించి దుబ్బాకను విస్మరించడం బాధాకరమన్నారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల లోపే దుబ్బాక రెవెన్యూ డివిజన్ ప్రకటన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో




దుబ్బాక రెవెన్యూ డివిజన్ జేఏసి సభ్యులు రాజేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మోకాళ్లపై కూర్చొని ఆశా వర్కర్ల వినూత్న నిరసన

### తమ డిమాండ్‌లు పరిష్కరించాలని వినతి

దుబ్బాక, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె మంగళవారం రోజు దుబ్బాక పట్టణంలోని స్థానిక ఎంఆర్‌ఓ కార్యాలయం వద్ద రెండవరోజు కొనసాగింది. మంగళవారం రోజున వినూత్నంగా మోకాళ్లపై కూర్చొని వారి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల మాట్లాడుతూ నిరవధిక సమ్మె ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు కొనసాగిస్తామన్నారు. రాష్ట్రంలో ఆశా వర్కర్లు గత 32 సంవత్సరాలుగా 28 వేల మంది పని చేస్తున్నారని, వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారన్నారు. బిపి, షుగర్, థైరాయితోపాటు తదితర జబ్బులను గుర్తిస్తూ గర్భిణీ, బాలింతలు, చిన్నపిల్లలు, ఇతర ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు అవార్డులు కూడా ప్రకటించిందని, ఇన్ని పనులు నిర్వహిస్తున్న ఆశ వర్కర్లకు నేటికీ గతంతో పోలిస్తే పనిభారం విపరీతంగా పెరిగిందన్నారు. ఆశా వర్కర్లకు వెంటనే కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించి హెల్త్‌కార్డులు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా 2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్‌సి



ఎరియర్స్‌ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామల, భాగ్యలక్ష్మి, వసుంధ, శారద, సంతోష, శోభ, అనిత, లత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపి వేములవాడ అసెంబ్లీ ప్రభారీగా అంబటి బాలేష్‌గౌడ్

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి



దుబ్బాక టౌన్, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః శ్రీ రాజరాజేశ్వర స్వామి కొలువుదీరిన ప్రాంతమైన వేములవాడ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ప్రభారీగా దుబ్బాక పట్టణానికి చెందిన బీజేపి రాష్ట్ర కార్యవర్గ స భ్యులు అంబటి బాలేష్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రోజున బీజేపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఉత్వర్వులు జారీ చేశారు. వేములవాడ నియోజకవర్గంలోని బీజేపి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేస్తూ నియోజకవర్గంలో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయడానికి రాష్ట్ర బీజేపి నియోజకవర్గాల వారీగా ప్రబారీలను నియమించింది. ఈ సందర్భంగా బాలేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు వేములవాడ నియోజకవర్గంలో బీజేపి జెండా ఎగురవేయడం కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన బీజేపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డికి, బీజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావులకు ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో దుబ్బాకలో నియోజకవర్గ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేసినట్టుగానే వేములవాడ నియోజకవర్గంలోనూ బీజేపి పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానన్నారు.

# పిఆర్‌టియుతోనే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం

### దౌల్తాబాద్‌లో పిఆర్‌టియు సభ్యత్వ నమోదు



దౌల్తాబాద్, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః పిఆర్‌టియుతోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం జరుగుతుందని జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి త్యాగరాజు అన్నారు. మంగళవారం రోజున దౌల్తాబాద్ మండలంలో పిఆర్టియ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల కోసం సభ్యత్వ రుసుముతో ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని, ప్రస్తుతం ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్‌ల ప్రక్రియ ప్రారంభమైనందున ఉపాధ్యాయులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటామని వారికి తెలియజేశారు. అనంతరం మండలానికి నూతనంగా విచ్చేసిన ప్రధానోపాధ్యాయులకు స్వాగత సతాకరం చేశారు. అదేవిధంగా ఎంఆర్‌సి సిబ్బంది కూడా ఎస్ఎస్ఏ ఉద్యోగుల మినిమమ్ టైమ్ స్కూల్ గురించి, ఇతర సమస్యల గురించి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. కాగా దౌల్తాబాద్ ఎంఈఓ, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్న నర్సమ్మ బదిలీపై పెద్దగుండవెల్లికి వెళ్లగా ఉపాధ్యాయులు ససన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జగన్, ప్రభాకర్, రాజయ్య, వేణుగోపాల్‌స్వామి, సర్దార్ హుస్సేన్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



### ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌కు ఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుల అభినందనలు

దౌల్తాబాద్, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః తెలంగాణ రాశ్రట ప్రభుత్వం నూతనంగా ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ సభ్యులను నియమించగా ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌గా బక్కి వెంకటయ్యను నియమించడం అభినందనీయమని ఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సామాజిక సేవకురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్ అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున బక్కి వెంకటయ్యను వారు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం సంపూర్ణంగా అమలు జరిగేలా, నిర్లక్షా ్యనికి తావు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ మహిళలపై దాడులు, అత్యాచారాలు అరికట్టేందుకు కృషి చేయాలని, అన్యాయం జరిగిన బాధితులకు సత్వరమే స్పందించి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సర్వసభ్య సమావేశం

### ఎంపిపి గంగాధర్ సంధ్య రవిందర్



దౌల్తాబాద్, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః నేడు దౌల్తాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిపి గంగాధర్ సంధ్య రవిందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జరిగే సాధారణ సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులు సమయపాలన పాటించి 11 గంటల లోపు మండల పరిషత్ కార్యాలయంలో ఉండాలని ఆదేశించారు. ప్రజా సమస్యలపై చర్చించే సమావేశానికి గ్రామాలోని సమస్యల గురించి మాట్లాడుకోవడానికి ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



మిరుదొడ్డి, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో బాలగణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ గణనాథునికి తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించి మంగళవారం వినాయక మండపం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. నేడు వినాయకుడు నిమజ్జనానికి బయల్దేరుతాడని యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లింగాల దొడ్డ నరసింహారెడ్డి, రెడ్డిపల్లి బాల్‌రెడ్డి, వీరమైన నర్సింలు, నక్క నవీన్ గౌడ్, మేకల నర్సింలు, యూత్ సభ్యులు రాకేష్, అవినాష్‌రెడ్డి, విష్ణు, నరేష్, మణిదీప్ గౌడ్, అభినందన్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### యోగాలో రాణించిన క్రీడాకారులకు మంత్రి అభినందన

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః ప్రతిరోజు యోగాను చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతోపాటు ప్రశాంతతను పొందవచ్చని మంత్రి హరీష్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కడ్తాల్ మహేశ్వర మహాపిరమిడ్ సెంటర్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో సిద్దిపేట విద్యార్థులు, క్రీడాకారులు పతకాలు సాధించగా మంగళవారం క్యాంప్ కార్యాలయంలో మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం నుండే యోగా సాధన నిరంతరం చేస్తూ జాతీయ స్థాయిలో పతకాలు సాధించాని ఆశీర్వదించారు. పతకాలు సాధించడానికి తనవంతు సహకారం అందిస్తానని హామీనిచ్చారు. భవిష్యత్తులో సిద్దిపేట జిల్లా ఖ్యాతిని యోగా రంగంలో మరింత వైభవంగా నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు




అంజయ్య, తోట అశోక్, నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి, యోగా శిక్షకులు సతీష్, సంధ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# డిజిటల్ మండి

## మరోసారి ఆదర్శంగా నిలవనున్న రైతు బజార్

సిద్దిపేట, సెప్టెంబర్, 26, మనం న్యూస్ ప్రతినిధిః ఇప్పటికే సిద్దిపేట రైతుబజార్ ఎన్నింటికో ఆదర్శంగా నిలిచి మరో ముందడుగేసి డిజిటల్ మండిగా మారి మరోసారి ఆదర్శంగా నిలవనుంది. మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవతో పరిశుభ్రతకు




పెద్దపీట వేస్తూ రైతులు పండించిన పంటకు నాణ్యమైన ధరను కల్పిస్తూ ఇటు వినియోగదారులకు, అటు రైతులకు మేలు చేకూరేలా ఏర్పాటు చేసిన రైతుబజార్‌లో ఇక నుండి డిజిటల్ చెల్లింపులు రానున్నాయి. మంగళవారం మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రైతులకు డిజిటల్ క్రెడిట్ కార్డులను, యుపిఐ స్కానర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ రైతుబజార్‌లో తాజా కూరగాయలు ఎప్పటికప్పుడు అందిస్తూ రైతులు వినియోగదారులకు మేలు చేస్తున్నారన్నారు. సిద్దిపేట రైతుబజార్ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎన్నో వినూత్న కార్యక్రమాలు, రైతులు పండించిన పంటలు రైతుబజార్‌ను మరింత ముందుకు తీసుకువెళ్తున్నాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక హంగులతో రైతుబజార్‌ను నిర్మించడం జరిగిందని, రైతులు అమ్ముకునేందుకు స్టాళ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డిజిటల్ చెల్లింపులతో మరింత పారదర్శకంగా ఉండబోతుందన్నారు. రైతులు యూనియన్ బ్యాంక్ క్రెడిట్ కార్డులను సద్వినియోగం చేసుకొని వ్యాపారాన్ని నిర్వహించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్‌రెడ్డి, యూనియన్ బ్యాంక్ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపి సిద్దిపేట జిల్లా ఇంచార్జ్‌గా శ్రీనివాస్‌రెడ్డి



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా ఇంచార్జ్‌గా అం బర్‌పేట నియోజకవర్గానికి చెందిన పార్టీ రాష్ట్ర శిక్షణ కమిటీ ఛైర్మన్ డా. శ్రీని వాస్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సం దర్భంగా ఆయనను సిద్దిపేట ఇంచార్జ్‌గా నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా డిడి కాలనీలోని తన నివాసంలో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపి పార్టీని సిద్దిపేట నియోజకవర్గంలో బలోపేతం చేయడానికి, వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తీసుకువచ్చేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. నిస్వార్థ సేవలందిస్తున్న తనను గుర్తించి తనకు ఎంతో ప్రతిష్టాత్మకమైన సిద్దిపేట నియోజకవర్గ బాధ్యతను అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. ఏబివిపిలో పని చేసిన శ్రీనివాస్‌రెడ్డి బీజేపి పార్టీ కార్యక్రమాల్లో ఎంతో కాలంగా క్రియాశీలకంగా పని చేస్తూ వస్తున్నాడు. ఈ మేరకు శ్రీని వాస్‌రెడ్డికి పలువురు బీజేపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మలిదశ ఉద్యమానికి స్ఫూర్తిప్రదాత చాకలి ఐలమ్మ

**-ఆమె పోరాట పటిమను నేటి యువత పునికిపుచ్చుకోవాలి**

**-చెల్లాపూర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ**

**-ఎమ్మెల్యే రఘునందన్‌రావు**

దుబ్బాక టౌన్, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః సమాజంలో ఉన్నటువంటి అసమానతలు తొలగించాలని పోరాటం చేసిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ వార్డులో ఏర్పాటుచేసిన ఆమె విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిప్రదాత చాకలి ఐలమ్మ అని, ఆనాడు తెలంగాణ ఉద్యమం కోసం జరిగిన పోరాటంలో ప్రతి రోజు, ప్రతి సభలో ఆమె పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాన్ని చేసి తెలంగాణను సాధించుకోవడం జరిగిందన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత చాకలి ఐలమ్మ అన్నారు. విగ్రహాలు పెట్టుకోవడమే కాదని, ఆమె అందించిన స్ఫూర్తిని, పోరాట పటిమను పునికిపుచ్చుకొని ఆ దిశగా అందరూ పోరాడాలన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో 85 శాతం ఉన్న బిసి, ఎస్సీ, ఎస్టీ అణగారిన వర్గాలు చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాంగంలోని పదవులను పొందాలని, ఆ దిశగా యువత ముందుండాలన్నారు. ఆమె జయంతి రోజున విగ్రహావిష్కరణకు ఆహ్వానించిన రజక సోదరులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. నేడు ప్రతి



గ్రామగ్రామాన చాకలి ఐలమ్మ విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయమని, సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి మహిళా చైతన్యానికి ప్రతీకగా చాకలి ఐలమ్మ నిలుస్తుందన్నారు. నేటి యువత ఆమెను ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేవలక్ష్మి సంజీవరెడ్డి, బీజేపి నాయకులు సత్తు తిరుమల్‌రెడ్డి, నరేష్, రజక సంఘం నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కోవర్టులు పార్టీని వీడితే పార్టీకి వచ్చే నష్టమేమీ లేదు

**వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం**

**కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి**

సిద్దిపేట, సెప్టెంబర్, 26, మనం న్యూస్ ప్రతినిధిః కాంగ్రెస్‌లో పార్టీలో ఉండి ఇతర పార్టీలకు కోవర్టులుగా వ్యవహరించే వారు కాంగ్రెస్ పార్టీని వీడినంత మాత్రాన కాంగ్రెస్ పార్టీకి వచ్చే నష్టమేమీ లేదని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి అన్నారు. మంగళవారం రోజున సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి ఎంత మంది కోవర్టులు బయటకు వెళ్లినా కాంగ్రెస్ పార్టీకి వచ్చే నష్టమేమీ లేదని, గతంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులు, నేడు ప్రజల పక్షాన చేస్తున్న పోరాటాలే కాంగ్రెస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో నేటి మరికొంతమంది కోవర్టులున్నారని, వారిని కూడా త్వరలోనే పార్టీ నుండి బయటకు పంపిస్తామని ఆమె పేర్కొన్నారు. పార్టీలో ఉండి కోవర్టులుగా వ్యవహరించే వారికి పార్టీలో సముచిత స్థానం లభించదని, వచ్చే ఎన్నికల కోసం ఇలాంటి నాయకుల గురించి ఆలోచించకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోనియాగాంధీ ప్రకటించిన ఆరు పథకాల గురించి గడప గడపకు వెళ్లి మహిళలకు వివరించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో విసుగు చెంది ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీని గెలిపిచేందుకు ప్రజలు సిద్ధంగా



ఉన్నారన్నారు. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలని, ఇందులో ముందుగా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు స్రవంతి, రజిని, నరసవ్వ, లక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ నిమజ్జనంను ప్రశాంతంగా జరుపుకోవాలి

**డి.జే.లకు అనుమతి లేదు**

**పోలీసుల సూచనలు పాటించాలి**

**హుస్నాబాద్ సి.ఐ.ఎర్రల కిరణ్**

హుస్నాబాద్,సెప్టెంబర్ 26,(మనం న్యూస్)ః ప్రశాంత వాతావరణంలో గణేశ్ నిమజ్జనం జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని హుస్నాబాద్ సి.ఐ.ఎర్రల కిరణ్ అన్నారు. హుస్నాబాద్ సర్కిల్ పరిధిలోని కోహెడ, హుస్నాబాద్, అక్కనపేట మండలాల్లోని మండపాల నిర్వాహకులతో హుస్నాబాద్ సర్కిల్ కార్యాలయంలో నిమజ్జన కార్యక్రమం పై సి.ఐ.కిరణ్ మంగళవారం సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు, రేపు జరిగే వినాయక నిమజ్జన శోభాయాత్ర శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. హుస్నాబాద్‌లో ఎల్లమ్మ చెరువు కట్ట పై నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి విగ్రహం వరుస క్రమంలో సకాలంలో వెళ్లాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పోలీసుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. డి.జే.సౌండ్‌కు ఎట్టి పరిస్థితుల్లో అనుతించడం జరగదని ఎవరైనా డి.జె.సౌండ్ పెడితే చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. మిక్సర్ వూఫర్ లేని సౌండ్ బాక్సులు రెండు ఉపయోగించుకోవచ్చు అన్నారు. ఊరేగింపు సమయంలో విద్యుత్ తీగలు దారిలో అడ్డుగా ఉన్న స్థలాల్లో కర్రలతో వాటిని జరిపే సమయంలో విద్యుత్‌షాక్‌కు గురయ్యే అవకాశం ఉంటుందని కావున జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలిపారు. ఒక ఊరేగింపు వెళ్తున్న క్రమంలో దానిని దాటి వేరేవాళ్ళు పోయే ప్రయత్నం చేసినపుడు వారికి అడ్డుగా ఉండకుండా దారిని ఇవ్వాలన్నారు. ఇతర వర్గాలను, మతాలను లక్ష



్యంగా చేసుకొని నినాదాలు చేయరాదన్నారు. ఇతర మతస్థుల ప్రార్ధనా స్థలాల వద్ద ఆగి ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదన్నారు. కేవలం గణనాథుడి భక్తి పాటలు మాత్రమే పాడుతూ ఊరేగింపులో పాల్గొనాలన్నారు. మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లో ఊరేగింపులో పాల్గొనరాదన్నారు. గణనాథుని నిమజ్జన సమయంలో నీటిలో మునిగిపోయే అవకాశం ఉంటుందని, ఈత రాని వ్యక్తులు ఏవరూ కూడా చెరువులోకి దిగరాదన్నారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు చేపడుతామన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో గణేశ్ నిమజ్జనాన్ని జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ ఎస్.ఐ.తోట మహేశ్, మండపాల నిర్వాహకులు, తదితరులున్నారు.

# ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు

పాపన్నపేట, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః మండల కేంద్రమైన పాపన్నపేటలో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రజక సోదరులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ జయంతి ఉత్సవాలకు సర్పంచ్ గురుమూర్తి గౌడ్, ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప, కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా, నరేందర్ గౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం రజాకార్లతో పోరాడి భూమిని కాపాడిన తెలంగాణ వీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. ఆమె పోరాటం మహిళలకు ఎంతగానో స్ఫూర్తినిచ్చిందన్నారు. ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయాలను కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షులు కడారి ప్రభు, మండల కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా యూత్ విభాగం ఉపాధ్యక్షులు వెంకటేశం, సంఘం నాయకులు శివరాజ్, వెంకటేశం, ప్రవీణ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


–జగదేవ్‌పూర్‌లో.. తెలంగాణ పోరాట వీరవనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు జగదేవ్‌పూర్, దౌలాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వివిధ కార్యాలయాలతోపాటు ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు.

–గజ్వేల్‌లో... గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఏఎంసి చైర్మన్ మాదాసు, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీయొద్దీన్, జెడ్పిటిసి, మల్లేశం, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ నవాజ్ మీరా తదితరులు ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భూస్వాముల ఆగడాలను ధిక్కరించిన ధీరమహిళ అని కొనియాడారు.

–ఆర్డీఓ కార్యాలయంలో... తెలంగాణ పోరాట వీరవనతి తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు మంగళవారం గజ్వేల్ ఆర్డీఓ కార్యాలయంఒ చాకలి ఐలమ్మ చిత్రపటానికి



పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్డాతూ ప్రభుత్వం అధికారికంగా చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిఏఈఓ ఆరీఫా, ఆర్డీఓ డిటి నజియ తదితరులు ఉన్నారు.



–సంగారెడ్డిలో... చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగుదామని టిఎస్‌హెచ్‌డిసి చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయం పక్కన ఆమె విగ్రహానికి మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ మహనీయుల జయంతులు వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు.

–పటాన్‌చెరులో.... తెలంగాణ తొలి భూ పోరాట వనిత, నిజాం రజాకార్లకు అరాచకాలకు ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడా చాకలి ఐలమ్మ అని నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నీలం మధు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో చిట్యాల ఐలమ్మ పాత్ర వెలకట్టలేనిదన్నారు.









# షబ్బీర్ అలీ కంటి వెలుగు పరీక్షలు చేయించుకో

## బిఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు, ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి



జగదేవ్‌పూర్, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ ప్రవేవపెట్టిన కంటి వెలుగు పథకంలో కామారెడ్డి కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే షబ్బీర్ అలీ కంటి పరీక్షలు చేయించుకొని గజ్వేల్ అభివృద్ధిపై మాట్లాడాలని జగదేవ్‌పూర్ బిఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు, ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డితో కలిసి షబ్బీర్ అలీ గజ్వేల్ అభివృద్ధి జరగలేదని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. గజ్వేల్ నుండి ఎమ్మెల్యేగా గెలిచి సీఎంగా రెండోసారి ఎంపికైన కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిని సుమారు 60 సంవత్సరాల ముందుకు తీసుకువెళ్లారన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ బిఆర్ఎస్ గెలుస్తుందని, సీఎం మూడవసారి ముఖ్యమంత్రి అవుతాడన్నారు.కాంగ్రెస్ పార్టీ 70 ఏండ్లు రాష్ట్రాన్ని దోచుకుంది కానీ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు.



# పిల్లల బంగారు భవిష్యత్ తల్లిదండ్రుల చేతుల్లోనే

## సెయింట్ మేరీస్ పాఠశాల యాజమాన్యం

గజ్వేల్, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః పిల్లల బంగారు భవిష్యత్ తల్లిదండ్రుల చేతుల్లోనే ఉందని మోటివేటర్స్ ఉష కస్తూరి, నీరజ అన్నారు. సెయింట్ మేరీ విద్యానికేతన్ హై స్కూల్‌లో మంగళవారం విద్యార్థుల్లో విజ్ఞానం, నైపుణ్యాలను, క్రమశిక్షణ పెంపొందించడానికి పాఠశాల యాజమాన్యం బి.బి.జి. సంస్థతో వర్క్‌షాప్ నిర్వహించింది. వారు విద్యార్థుల సత్ప్రవర్తన తో వారి భవిష్యత్తును సరైన మార్గలో నడుచుకోవడం కోసం తెలుసుకోవాల్సిన అంశాలపై ప్రేరణ అనే ప్రోగ్రామం ద్వారా వర్క్‌షాప్‌లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రథమ గురువులు తల్లిదండ్రులేనని, తమ పిల్లలు చేస్తున్న ప్రతి పనిని గమనించాలని, పాఠశాల నుండి వచ్చిన తమ పిల్లలను పాఠశాలలో బోధించిన అంశాల గురించి అడిగి తెలుసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాలు విద్యార్థులు వాడడం వల్ల వారిలో మేధాశక్తి తగ్గుతుందన్నారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి, ప్రిన్సిపల్ విజయపాల్‌రెడ్డి, రాయప్ప తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చేపల పంపిణీతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు



జగదేవ్‌పూర్, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఎంపిపి బాలేశం గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తీగుల్ దౌలాపూర్ గ్రామంలోని మహా సముద్రం, పోసన్‌కుంటలో సర్పంచ్ భాను ప్రకాష్‌రావు, మాజీ ఎంపిటిసి జయమ్మ, మండల నాయకులతో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సబ్బండ కులవృత్తులను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా సీఎంకేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి నగర్ గణపతిని దర్శించుకున్న ఏసిపి రమేష్



గజ్వేల్, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః వినాయకుడి ఆశీర్వాదంతో అందరూ సంతోషంగా ఉండాలని ఏసిపి రమేష్ అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని వాసవి నగర్‌లో సహాయ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాగణపతి మండపంలో గణపతికి ఏసిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరూ సంఘటితమై నిర్వహించుకునే పండుగ వినాయక చవితి అని, ప్రజలందరూ సుఖసంతోషాలతో శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలన్నారు. 13వ వార్డు కౌన్సిలర్ సహనాజ్ సమీర్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలకు సహాయసహకారాఉ అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సహన సమీర్, వేద పండితులు,, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్రం కక్షగట్టింది





**రాష్ట్రంలో ఎక్కడా 71శాతం ఫిట్‌మెంట్ లేదు**
**-ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమయ్యాయి**
**-సఫాయి అన్నా... మీకు సలాం**
**-రాష్ట్ర పథకాలను మోడీ కాపీ కొట్టారు**
**-ఆటలకు నెలవుగా సిద్దిపేట: మంత్రి హరీష్‌రావు**

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః కేంద్ర ప్రభుత్వ కక్షసాధింపు ధోరణి వల్ల రాష్ట్రానికి రావాల్సిన లక్ష కోట్లు రాలేదని మంత్రి హరీష్‌రావు మండిపడ్డారు. మంగళవారం సిద్దిపేట టిటిసి భవన్‌లో టిఎస్‌యుటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో జరిగిన ఉపాధ్యాయుడు నిరంజన్ సంస్మరణలో సభలో హాజరై రూ.6 లక్షల సంక్షేమ నిధి చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో వేతనాలున్నాయన్నారు. ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో అతి తక్కువ వేతనాలున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఇంగ్లీష్ మీడియం తరగతులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. నిరంజన్ లోటు తీర్చలేనిదని ఆయన అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరు లక్షల పై చిలుకు విద్యార్థుల సంఖ్య దాటిందని, ప్రభుత్వ ప్రైమరీ, జెడ్పి స్కూళ్లలో సంఖ్య తగ్గిందని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో విశ్రాంత ఉపాధ్యాయులు మాధవరెడ్డి దంపతులు శ్రీ లక్ష్మీవిజయ మాధవ సేవా సంస్థ ఆధ్వర్యంలో దాదాపు 300 మంది మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు, వాటర్ బాటిళ్లను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. నిత్యం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు, వాటర్ బాటిళ్లను అందించడానికి ముందుకొచ్చిన మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. దసరా పండుగకు కొత్త బట్టలు అందిస్తానని పారిశుధ్య కార్మికులకు మాటించారు. 37, 19, 20, 39, 01, 40వ వార్డులలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకుముందు 67వ సిద్దిపేటక్రీడా సమాఖ్య 2023-24 జిల్లా స్థాయి పాఠశాలల ఆటల పోటీలకు మంత్రి హాజరై క్రీడాజ్యోతి వెలిగించి క్రీడలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, మనవద్ద ఎంత డబ్బు ఉన్నా, చదివినా ఉపయోగం లేదని, రోజూ క్రీడల్లో నైపుణ్యం పొంది రాణించాలన్నారు. ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడలైన కబడ్డీ, ఖోఖో , వాలీబాల్ ఆటల్లో పోటీలు పెట్టి క్రీడాకారులను తయారు చేయడం సంతోషకరమన్నారు. త్వరలోనే సిద్దిపేట స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ కోసం రూ.11 కోట్లు విడుదల చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. తల్లిదండ్రులు ఉదయం 6 గంటలకు పిల్లలను మైదానంలోకి తెచ్చేలా ప్రయత్నం చేయాలని కోరారు.



# దేశానికే ఆదర్శం తెలంగాణ

**- రాష్ట్ర అభివృద్ధికి పల్లెలు పట్టుకొమ్మలు**
**- దేశంలోనే తెలంగాణకు అధిక అవార్డులు**
**- పని చేసేటోళ్లకే పట్టం కట్టాలి**
**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**
**- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్**

కోహెడ,సెప్టెంబర్ 26,(మనం న్యూస్)ః తెలంగాణ అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ అన్నారు. మండలంలో మంగళవారం హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసారు. బస్వాపూర్ గ్రామంలో రూ.22 లక్షలతో నూతనంగా నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన, ఆర్అండ్‌బి రోడ్డు నుండి సింగనాయక్ తండా వయా బంగారి తండా (బస్వాపూర్ అనుబంధ గ్రామం) వరకు రూ.1 కోటి 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, శనిగరం గ్రామంలో రూ.15 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన మహిళా సమైఖ్య భవనం ప్రారంభం, రూ.22 లక్షలతో నూతనంగా నిర్మించనున్న పల్లె దవఖాన భవన నిర్మాణానికి శంకుస్థాపన, భూమిపూజ, తంగళ్ళపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణానికి భూమిపూజ, రూ.11 లక్షల 50 వేలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం ప్రారంభం, కోహెడ నుండి కూరేళ్ళ వరకు రూ.2 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు, తంగళ్ళపల్లి క్రాస్ రోడ్డు వరకు, కూరేళ్ళ స్కూల్ నుండి లంబాడి తండా వరకు రూ.4 కోట్ల 88 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటి రోడ్లకు శంకుస్థాపన, విజయనగర్ కాలనీలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే సతీశ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ మంగళ హారతులతో, డప్పు చప్పుళ్ళతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణలోనే ఉన్నాయని ఆయన తెలిపారు. వైకుంఠదామాలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, గ్రామాలలో సామాజిక భవనాలు, తెలంగాణలో రాష్ట్రంలో ప్రతి పౌరునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. స్వరాష్ట్రం సాధించిన తర్వాత బంగారు



తెలంగాణ లక్ష్యంగా సాగుతున్న కేసీఆర్ పాలనలో తెలంగాణ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆయన తెలిపారు. నాటి సమైక్య పాలకుల నిర్లక్ష్యంతో ఎంతో వెనుకబాటుకు గురయ్యాయని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి గ్రామీణ ప్రాంతాలే పట్టుకొమ్మలని అన్నారు. ప్రజలంతా కలిసికట్టుగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. దేశస్థాయిలో తెలంగాణ పల్లెలకు ఎన్నో అవార్డులు వచ్చాయని ఆయన కొనియాడారు. మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం తెలంగాణ రాష్ట్రంలో సిద్ధిస్తోందన్నారు. గ్రామీణ తెలంగాణలో మౌళిక వసతుల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసి గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆనంతరం నారాయణపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే సతీశ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కొక్కుల కీర్తి, జడ్పీటీసీ నాగరాజు శ్యామల, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాము నాగేశ్వరి, ఎడబోయిన సత్తయ్య, కనుకయ్య, రాజేందర్, గాజుల రమేశ్, ఎంపీటీసీలు కొనే శేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తిప్పారపు జ్యోతి-శ్రీకాంత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు చుంచు శ్రీనివాస్, డిప్యూటీ డిఎమ్‌హెచ్‌వో సౌమ్య, వైద్యురాలు నిమ్రా, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, ఉపాధ్యక్షుడు తిప్పారపు నాగరాజు, మండల యువత అధ్యక్షుడు జాలిగం శంకర్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు నిహారిక, ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## సిద్దిపేటలో సినీ నటుల సందడి



సిద్దిపేట, సెప్టెంబర్, 26, మనం న్యూస్ ప్రతినిధిః సినీ దర్శకుడు బోయపాటి శ్రీనివాస్, హీరో శ్రీకాంత్, హీరోయిన్ ఇంద్రజతోపాటు పలువురు నటీనటులు సిద్దిపేటలో సందడి చేశారు. మంగళవారం సిద్దిపేట మీదుగా వెళ్తున్న తరుణంలో పొన్నాల దాబాల వద్ద రాత్రి కాసేపు ఆగి సందడి చేశాడు. ఇటీవల బోయపాటి శ్రీను దర్శకత్వం వహించిన స్కంద సినిమా విడుదల కానున్న తరుణంలో తారాగణం సిద్దిపేటకు రావడంతో సినీ అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. దీంతో అక్కడికి వచ్చిన వారు సినీ తారలను చూసి సెల్ఫీలు దిగారు. అనంతరం హోటల్ నిర్వాహకులు వారిని శాలువాతో సత్కరించారు.

## హనుమాన్ దేవాలయం వద్ద అన్నదానం



గజ్వేల్, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః గజ్వేల్ పట్ట ణంలోని అంగడిపేట్ హను మాన్ దేవాలయం వద్ద మం గళవారం హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్య నాయకులు నానాజీ సౌజన్యంతో పులి హోర పంపిణీ కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా యువ నాయకుడు, కబడ్డీ అసోసియేషన అధ్యక్షులు ఎన్.సి. సంతోష్ హాజరై మాట్లాడారు. నానాజీ సౌజన్యంతో నేడు పులిహోర పంపిణీలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి మంగళవారం క్రమం తప్పకుండా పులిహోర పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు భద్రయ్య, అయ్యప్ప దేవాయ ప్రధాన కార్యదర్శి బచ్చు రవితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## టిబి నివారణలో పరిశ్రమల పాత్ర కీలకం

సంగారెడ్డి, సెప్టెంబర్, 26, మనం న్యూస్ః టిబి వ్యాధి నివారణలో పరిశ్రమల పాత్ర కీలకమని జిల్లా క్షయ నివారణ అధికారిని డా. జి. రాజేశ్వరి అన్నారు. స్థానిక జనప్రియ హోటల్ సంగారెడ్డిలో నిర్వహించిన టిబి నివారణఅవగాహన కార్యక్రమంలో పరిశ్రమల పాత్రను ఆమె వివివరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో టిబి నివారణకు చేపట్టిన వివిధ కార్యక్రమాలను ఆమె వివరించారు. అనంతరం రాష్ట్ర క్షయ నివారణ ఐఈసి ఆఫీసర్ జితేంద్ర మాట్లాడుతూ ఇండస్ట్రీలు తమ పరిధిలో కమిటీలు వేసుకొని టిబి నివారణకు అందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమల నుండి పాల్గొన్న ప్రతినిధులు రాబోయే రోజుల్లో తమ పరిశ్రమలలో టిబి నివారణ కొరకు అనేక చర్యలు తీసుకుంటామని తెలియేశారు.